సూ—

గీ. వయసు గడచిన కొలఁదిని । వన్నెకెక్కు
వస్తువులు కొన్నిగల యీప్రపంచమందు
వంటమందులు ద్రాక్షాసవంబు—నిట్టి
వానిలోనిదె సూ! కవిత్వంబుగూడ.

అదియుఁగాక—

గీ. రసికుఁడు సుదారుఁడౌ మహా । రాజపోష
ణంబునను జిత్తశాంతి నం । దఁగాంచు
కవికి, వార్ధక మాత్మబంధు వగుచుండుఁ
గాని యెవ్వఁడు శత్రువు । గాదు సుమ్మి!

పా—అట్లైన మొదలఁ, బోషితుఁడును బోషకుఁడునుగూడఁ జిరాయురారోగ్యయశస్సంపన్నులై యుందురుగాక!

సూ—తథాస్తు!

పా—సరియే కాని, మీ రీనాటకము కవిరచించిన నాటకములలో నెన్నవ నాటకమో, దాని పేరేమో, యింకను జెప్పినారు గారు.

సూ—(నవ్వుచు) బావా! అడిగినవెంటనే యది కవియే చెప్పలేకపోయినాఁడు. నాటకపటిమఁబట్టి యది యాయన జ్ఞాపకశక్తిలోపమని చెప్పలేముగదా! ఇఁక నాదోషమంతయుఁ దత్పూర్వకృతనాటకగ్రంథసంఖ్యాబాహుళ్యమునకంటఁగట్టక తీఱదు.

పా—కవిపరిహాసప్రియత్వ మిమ్ముఁగూడ నంటుకొన్నట్లున్నది. వేళాకోళములు గట్టిపెట్టి యడిగిన ప్రశ్నకుఁ బ్రత్యుత్తరము సెలవిండు.

సూ—పందొమ్మదవ నాటకము—పేరు పద్మిని—నాయికానామమును నాటకనామమును నొక్కటియే

పోవుటచే నెంగిలిలంఘనములతో నుండ నేను పెండ్లివిందు లారగింతునా? నేను స్త్రీనని నారైతులు నాయాజ్ఞలను వ్యతిరేకించుచుండ మగనిని వశపఱచుకొని తూఁగుటుయ్యెలలోఁ ద్రుళ్ళుచుమని నీయభిప్రాయమా? రాచపుట్టువునకు రాజ్యపాలనము విధి కాని వివాహమంతవిధి కాదే. మనకుఁ గావలసినది జనసౌఖ్యమా? స్వసౌఖ్యమా? రాజులు ప్రపంచసౌఖ్యమునకు సృష్టింపఁబడిరి కాని లోడి తెడుకుటుంబములో గుడుగుడుగుంచములాడుటకా? నారాయణవర్మా! స్వార్థపరిత్యాగమొనర్చి పరహితాభిలాషచే రాజ్యతంత్రమొనర్చు నేను రవంతతోడుపడుమని నిన్ను వాంఛింపఁగఁ గళింగరాజపుత్రిని బెండ్లి చేసికొనుమని నీవు నాకు బోధించితివి. నేను గోరినఁ గోరిక నీకిష్టమగునెడల సరే యనవలయును. కాదేని నా కవకాశము లేదనవలయును. అంతేకాని సంబంధశూన్యమైన యీ యుపదేశము నాకుఁ జేయఁదగునా? నే నెవరినైనఁ బెండ్లిచేసికొందునో లేదో నీవెఱుంగుదువా?

నారా—(తనలో) ఈమె నన్ను వరించుచున్నదని దుర్భ్రమమొందితిని. ఈమెప్రకృతి దురవగాహముగనున్నది. (ప్రకా) చక్రవర్తినీ! నాహితబోధనము సదా విని యట్లుప్రవర్తించుటకై నన్ను మీరాజ్యమున నుండుమంటిరి. నే నిప్పుడు చేసిన స్వల్పమైనహితబోధనమును మీకు వినుటకే కష్టమయ్యెనే?

గీ. హితము బోధింపు మనికోర । హితముచెప్ప
మంత్రిమాటగణింపఁడు । మూఢవుండు
ఛాత్రు డాచార్యమాటను । సరకుఁగొనఁడు
మఱి పురోహితుమాట నెవ్వరును వినరు

ము—(తనలో) సన్యాసివేషమునున్నఁగాని నన్నీమెచూడదని నేనిట్లు సన్యాసివేషము వేయవలసివచ్చినది స్వార్థమునకై వేషధారణము తఱచుగఁ బ్రకృతిలో జరుగుచున్నదే కాని యొక్క నా తలనే పుట్టినదా ?

గీ॥ విటునిసర్వస్వము గ్రహింప । వెలపెలంది
స్వచ్ఛకులసతిపాత్రంబు । నభినయించు
విభునిభూషలు హరియించు । వేడ్క ద్రోహి
భక్తివిశ్వాసగీతము । లాపుచుండు.

జనులధనము గొల్లగదోఁచు । కొనగ దొంగ
పరమదేశభక్తుని రంగు । బూనుకొనును
ముద్దరాండ్రను గాఁగిటఁ । బొమువబొజుఁగు
కల్లజపలనుదాల్చి భాగవతమాడు.

తరుణికొఱకేను శాటి లా । తాముపూని
కపటయతిసామ తెరదాఁటి । కథనువినుతు
తనుమనసులందు మాయబోం । కలనుగప్పి
గజ్జెకట్టుట, జనసైజ । గతియె పతము.

ధనమొ, కీర్తియొ కాష్ట్రమో । వనజముఖియొ
యేదో మరియేదో జనుఁడు కాం । క్షించుచుండఁ
దీరదాదుకై మాయసిం । గారములను
దాల్చి తెయితెక్కలాడుట । తప్పదెపుడు.

పంక్తిబాహ్యులు నటులని । పరిజలుతలఁతు
రిలను నటకుఁడుగాని వాఁ । డెవఁడుగలఁడు
జగతియే నాటకము సర్వ । జనులు నటకు
లవసరముబట్టి యాడుదు । రాటలన్ని.

కథన దోషము మీకు లేదు. నేనూరక యడిగితిని గాని నాకంటె
నామెహృదయము మీరు బాగుగా నెఱుఁగుదురా? మీ
యాత్మదర్శనము నాయనుభవముకంటె నెక్కువది కాదు.
ఆమెకు నాయంత ప్రేమయే! నాతోఁ జనువుకొన్న యింతకు
ఱ్ఱది. మెత్తమెత్తని యొడలు, భయశీలములై సాధువులైన
కన్నులుగల లేడతెదుకుఱ్ఱది. ఆఁ యని నేనట్టె కన్నెఱ్ఱచేయు
నరికిఁ గన్నులనీరు తెచ్చుకొనునదే! ఎక్కడఁ గూలబడుమన్న
నక్కడఁ గూరుచుండునదే! ఏవస్తువైనఁ గావలయునని యెప్పు
డైన నంకుపట్టు పట్టినదా? ఇయ్యనియెడలఁ దాను దానిని
సాధించి తెచ్చుకొనుదానఁ దహతహలాడినదా? వట్టి జావ
కడికుఱ్ఱదాని కనురాగము బలిష్ఠముగా నుండునని మీ రెట్లు
నుకొంటిరయ్యా? దేహతత్త్వమును బట్టియే యనురాగతత్త్వము
గూడ నుండును. ఈమాట లేల? నాయనురాగమే యెక్కువ
యని మీ రొప్పుకొంటిరి కాని- మఱియొకటి —

ము—మఱియొకటి చెప్పెదను.

వ—ఏదది?

ము—ఆతని కాతనికాంత యం దెక్కువ ప్రేమమో? కళింగరాజ
పుత్త్రినికి మీయం దెక్కువప్రేమమో తెలచినది తెల
చినట్లు, పూచినది పూచినట్లు చెప్పెదను.

వ—ఆమాట మీరనఁదగదు. నేను వినఁదగదు. తెలిసినదా?

ము—మీరు ప్రేమించినయాతఁడు మిమ్ముఁ దిరుగఁ బ్రేమింపకపో
వుటచే మీకు మహాపరాభవము కలిగెనని మీరిదివఱ కిబ్బంది
పడితిరే! మిమ్ముఁ బ్రేమించిన కళింగరాజపుత్త్రిని మీరు
ప్రేమింపక యిట్లు పరాభవించుట మీకు బాగుగానున్నదా?
మీమనస్సువంటిదే కదా యాతనిమనస్సుకూడను—

వరించెదనన్న నన్నికష్టములకుఁగూడ ననసంధర్భవివాహములే మూలము. మగజాతి నెన్నఁడు నమ్మఁదగదు.

ర—మగజాతియెట్టిదైన మనకేమమ్మా! మనమగలు బుద్ధిగలిగియున్న మనకుఁ జాలదా?

క—మనమగలా? నాకు మగఁ డేఁడి? ఇఁక నీమగనిసంగతియా? ఆ తేఁడుమాత్రము లోకాతీతుఁడాయేమి? చెల్లెలా! ఏటిమాటలు! కోడిమాంసము శాకచేయునవి చెప్పినవ్వాడు నీయింటికోడిమాంసముమాత్రము మేహాశాంతికాఁబోలు నేమి?

ర—అక్కా! స్పష్టముగాఁ జెప్పుచున్నాను. నామగఁ డిప్పటివఱకు నాయందే పంచప్రాణములను బెట్టుకొనియున్నాఁడు. ఇఁక ముం దెట్లుండునో యని సందేహించు టెందులకు?

క—ముందటిసందేహ మక్కఱలేదు. ఇప్పటివఱకు నీమగఁడు నీయందే లగ్నచిత్తుఁడైయున్నాఁడా?

ర—ఔఁ.

క—హాహాహా! (నవ్వును)

ర—అక్కా! అట్లు నవ్వెద వేల?

క—నీనమ్మకమునకు సంతోషించుచున్నాను.

ర—కాదు. నా తెలివితక్కువకుఁ బరిహాసించుచున్నట్లు నాకుఁదోఁచుచున్నది. అభినందనపునవ్వేదో యధిక్షేపణపునవ్వేదో నేను దెలియలేనా? అక్కా! ఎందులకు నవ్వితివో చెప్పవా?

క—నీపైఁ బ్రేమచేఁ జెప్పవలయుననియే యున్నది. నీనమ్మకముచూడ నాకు భయము వైచుచున్నది. నీవు రవంతసందేహావతివైయైన మొడల నీసరికిఁ జెప్పియుండనా? .

ర—అక్కా! నాకుఁ గష్టముగ నున్నది. చెప్పవా?

ప—నీవు కారాగృహాధిపతియొద్దకుఁ బోయి నారాయణవర్మ నిటకుఁ బంపుమని నేను జెప్పినట్లు చెప్పుము. వచ్చునప్పుడు రత్నప్రభనుగూడఁ దీసికొనిరమ్ము.

[నేపథ్యమున] చిత్తము.

ప—మాలినీ- వారు వచ్చునప్పుడు మే మిక్కడ నుండవచ్చునేమో యడుగుము.

ము—అభ్యంతరమేమి ? మాలినీ ! రవంత నాకుఁ జేయూఁతనిమ్ము.

మా—ఎందులకయ్యా- లేచెదరా యేమి ?

ము—చక్రవర్తిని యటుఁ గూర్చుండఁగ నేను మంచముపైఁ బండుకొనుట తప్పుకాదా ?

మా—చక్రవర్తినిగూడ మీతో మంచముపైఁ బండుకొనవలసిదని మీ యభిప్రాయమా ?

ప—ఛీ ! దాదపైఁ గొట్టెదరు.

(నారాయణవర్మయు రత్నప్రభయుఁ బ్రవేశింతురు.)

ము—నారాయణవర్మా ! అకారణముగ నేను నీవలన శిక్షితుఁడనై యిటుఁబడియున్నాను. నేను బతికితి్రిఁడను. నాకాప్తుఁడవై నీవు గౌరవింపవైతివి. మా కిద్దఱకుఁ బ్రాఁబ్బంశమునఁ గొన్ని దురభిప్రాయములు కలిగినవి. ఎవరిదారిని వా రుండవచ్చును. మీరత్యంత సన్నిహితబంధువులు, నా కపకార మొనర్చిన వారికైన నుపకార మొనర్చుట సన్యాసినైన నావిధి- నారాయణవర్మా! తల్లీ రత్నప్రభా ! మీరిటు రండు. మీ యిద్దఱచెవులలో సర్వకష్ట తారకమైన మంత్ర ముపదేశింతును.

(నారాయణవర్మ- రత్నప్రభ సందేహించి యూరకుందురు.)

ప—రత్నప్రభా ! అటుపొమ్ము. నారాయణవర్మతో మాలినీ ! నా యాజ్ఞ యని చెప్పుము.

